క్లుప్తంగా

వృద్ధులకు వినికిడి పరీక్షల శిబిరం

సూర్యాపేట : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో వినికిడి పరీక్ష శిబిరం నిర్వహించారు. రాయల్ స్పీచ్, హియరింగ్ క్లినిక్ వారు వృద్ధులకు ఉచితంగా చెవి పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, ఆరె రామకృష్ణారెడ్డి, గుడుగుంట్ల విద్యాసాగర్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సూరయ్య పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు సాధించకుంటే రాజీనామా చేయాలి

సూర్యాపేట : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకాకపోతే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామాకు సిద్ధం కావాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించకపోవతే తెలంగాణ నుంచి ఎన్నికైన ఎంపీలందరూ రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజి, మహేశ్, విక్రమ్, గణేష్, నరేష్ ,రాము పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నాగారం : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ప్రధానోపాధ్యాయుడు బింగి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నల్లగంటి రమాదేవి, మల్లెపాక మంజుల, పంచాయతీ కార్యదర్శి నజీర్, ఉపాధ్యాయులు పద్మ, భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సుశీల, ఆయాలు జయమ్మ, సునీత, గర్భిణులు, బాలింతలు నరాల రేవతి, చింతల మౌనిక, కుంభం అశ్విని, పాదిల సరిత, పవిత్ర పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని ఏపూర్, కోటపహాడ్ గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం లో సమావేశం ఏర్పాటు చేసి తల్లి పాల పౌష్టికత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ మంజులత, అంగన్‌వాడీ టీచర్ రజిత, విజయలక్ష్మి, జరీనా, చంద్రకళ, ఉపేంద్ర, ఏఎన్ఎం నాగమణి, రేణుక,ఆశ సునీత, శైలజ, వెంకటమ్మ, పాల్గొన్నారు.

క్యూబాకు అండగా నిలబడతాం



నిధులు సేకరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, వారికి అండగా నిలబడతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగ జానయ్య, జంపాల స్వరాజ్యం, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, కడెం లింగయ్య, కదారి లింగయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, చిత్తలూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలోని రావుపల్లి ఎక్స్ రోడ్డుతండాల్లో గిరిజనులు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమ మొలకల బుట్టలతో ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎస్సై బి. సుమలత, గ్రామ పెద్దలు గుగులోతు నందు, గుగులోతు రామకృష్ణ, గోపియా, వెంకన్న, రాజారాం, లక్ష్మ, హరి, సుధాకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ చిరస్మరణీయుడు



జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాంబాబు, తదితరులు



జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అర్పించుకున్న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఓ ఆత్మనివేదిత నాయకుడని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వివిధ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. అర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయునిగా, రిజిస్ట్రార్‌గా, వైస్ ఛాన్సలర్‌గా పదవులు నిర్వహించారని గుర్తుచేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో, నాన్ ముల్కీ ఉద్యమంలో, 'సాంబార్-ఇడ్లీ గో బ్యాక్' వంటి ఉద్యమాల్లో సైతం ఆయన పాల్గొన్న విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఏవో మంజు భార్గవి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

టీపీటీయూ ఆధ్వర్యంలో...

తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్‌నాయుడు, నాయకులు కేశయ్య, ముంత శ్రీనివాస్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో, కొమ్మాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నర్సింహరాజు, శిల్పిక, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి, పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, సీఓలు సంతోష, నవీన్, ఓఎస్ఎస్ రాములు, ఉప్పలమ్మ, వీఓఏ యాదమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ



తుంగతుర్తి : జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గుండగాని దుర్గయ్య, గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, సోమేశ్, లతీబ్, నల్లబెల్లి వెంకన్న, అశోక్, మల్లికార్జున్, మల్లేష్, మధు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం తిరుమలగిరిలోని తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి తహసీల్దార్ హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, సర్వేయర్ జోసఫ్, ఆర్ఐ సుచిత్‌రెడ్డి, సిబ్బంది అశోక్, అనిత, చందు, వినోద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని ఎంపీడీఓ శేషుకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అదేవిధంగా రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ లింగమూర్తి, రవికుమార్, సోమన్న, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

నూతనకల్ : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునిత అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జయశంకర్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ రాములునాయక్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..

చివ్వెంల(సూర్యాపేట) : సూర్యాపేట బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, న్యాయవాదులు కాకి రాంరెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, దాకా శ్రీనివాస్ నాయుడు, మారపాక వెంకన్న, పిట్టల వెంకటేశ్వర్లు, అల్లంనేని వెంకటేశ్వర్‌రావు, ఏడిండ్ల అశోక్, రెగట్టి శంకరయ్య, నర్సింగరావు, అనంతుల సందీప్ కుమార్, కొమ్ము తరుణ్ యాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో..

గద్దర్, జయశంకర్‌కు నివాళి

అర్వపల్లి : అర్వపల్లిలోని వైజంక్షన్‌లో బుధవారం ప్రజాయుద్ధనౌక గద్దర్, సియాసిత్ ఎడిటర్ జహీర్ అలీఖాన్‌ల వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దిర్శనపు కృష్ణమూర్తి, సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, ఈదురు వీరపాపయ్య, పెరుమాళ్ల వెంకటయ్య, ఎడ్ల సైదులు, యల్లయ్య, ఎం.సోమనర్సయ్య, మోహన్, శ్రీను, మల్లయ్య, సుధాకర్, రామాంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ.ఎం.వీరన్న, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డిలు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఆర్పీలు హరిప్రసాద్, స్వామిగౌడ్, ఐఈఆర్పీ బాషా, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సునీత, ఎల్‌డీఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో..

మండల కేంద్రంలోని నాగారం పోలీస్ స్టేషన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి సీఐ నాగేశ్వర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఐ ఎం.ఐలయ్య, ఏఎస్ఐ భగవాన్, పోలీసు సిబ్బంది వెంకన్న, శేఖర్, నారాయణరెడ్డి, లావణ్య, సల్మా పాల్గొన్నారు.



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



నూతనకల్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సునిత



నాగారం : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంఈఓ వాసం ప్రభాకర్, తదితరులు

ఆలయ పూర్వ వైభవానికి కృషి



తిరుకల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ రాజేందర్‌రెడ్డి, దాతలు

అర్వపల్లి : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఎన్ఆర్ఐలు డాక్టర్ యోగానంద్ గుండమరాజ్– డాక్టర్ సునీత, డాక్టర్ నర్సింహారావు గుండమరాజ్– డాక్టర్ లలిత దంపతుల ఆధ్వర్యంలో సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించబోయే తిరు కల్యాణ మండపం నిర్మాణ పనులకు దాతలతో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో సుదర్శన నారసింహ యజ్ఞం జరిపారు. అనంతరం దాతలను కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బైరబోయిన సైదులు, ధర్మకర్తలు జేరుపోతుల సోమయ్య, బీరవోలు శ్రీధర్‌రెడ్డి, ఎ.సోమయ్య, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, రామకృష్ణచక్రవర్తి, దాతల కుటుంబీకులు విష్ణు, ఈషలక్ష్మి, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

మదర్ ట్రీ రక్షాబంధన్



మదర్ ట్రీ రక్షాబంధన్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి తదితరులు

సూర్యాపేట అర్బన్ : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో బుధవారం మదర్ ట్రీ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి హాజరయ్యారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున ప్రజలు చెట్లను పెంచి వాటిని సంరక్షిస్తే వర్షాలు కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మ, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సోమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవినీతి రహిత తెలంగాణకు కృషిచేద్దాం



గద్దర్, జహీర్ అలీఖాన్‌ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రజాస్వామికవాది జహీర్ అలీఖాన్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణానికి కృషి చేద్దామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్, జహీర్ అలీఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ జన సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ దేవత సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంచం చంద్రకాంత్, బాషబోయిన వేణు రాజు, బచ్చలగురు గోపి, పనుకోటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆడపిల్లలకు కలెక్టర్ చేయూత



కలెక్టర్ పంపిన ఆర్థిక సహాయాన్ని ఆడపిల్లలకు అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

తుంగతుర్తి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ రాములమ్మ క్యాన్సర్‌తో బాధపడుతూ మూడు సంవత్సరాల క్రితం మృతిచెందగా.. భర్త తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం పంపారు. ఆ మొత్తాన్ని తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ అందించారు. అదేవిధంగా పెద్దకూతురు ఉమా ఉన్నత చదువు కోసం, చిన్న కూతురు శ్రీజను గురుకుల పాఠశాలలో చేర్పించడంతోపాటు ఇల్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్ : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీహెచ్ఓ శరణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మిర్యాల జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో సీజనల్ వ్యాధుల నివారణపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, వెంకన్న, దీపిక, వనిత, విజయ్‌కుమారి, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.

మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట): మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో మత్తు పదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ ప్రజా భరోసా ద్వారా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఏఎస్ఐ జానికీ రాములు, హెడ్ కానిస్టేబుల్ గురు లింగం, వెంకటేశ్వర్లు సిబ్బంది లింగా నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్మిక సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలోని మిషన్ భగిరథ గ్రిడ్‌లో గురువారం నిర్వహించిన మిషన్ భగిరథ కార్మిక సంఘం అధ్యక్షుడిగా బి.చందుపట్ల గ్రామానికి చెందిన యర్ర బోయిన శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చివ్వెంల, ఆత్మకూర్ (ఎస్), పెన్‌పహాడ్, సూర్యాపేట మండలాలకు చెందిన నాలుగు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శిగ వీరస్వామీ, కోడి బండ్లయ్య, శివరాత్రి రమేష్, ఆంజనేయులు, కోడి వెంకన్న, కోటేష్, నగేష్, దేవయ్య, కిషోర్, యోగి, లచ్చయ్య, నారయణ, పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

తిరుమలగిరి : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గల ప్రేమ దాస అనాథ వృద్ధ శరణాలయానికి తిరుమలగిరి లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం నిత్యావసర సరుకులు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.రమేష్‌నాయక్, కోశాధికారి పి.సుందర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్, సోమేష్ పాల్గొన్నారు.

సాంబశివుడుకు నివాళి

తిరుమలగిరి : మండల కేంద్రంలో బుధవారం సాంబశివుడు 58వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివుడు, రాములన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాంబశివుడు జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. నాని పరమేష్, కొత్తగట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్, హన్మంతు, దయా యాదవ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుంది



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థినులు

సూర్యాపేటటౌన్ : ఎన్‌సీసీతో విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుందని కల్నల్ టీఎం లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల ఎంపికలో భాగంగా విద్యార్థులకు పరుగు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరడం ద్వారా యువతలో క్రమశిక్షణ, ధైర్యం, దేశభక్తి పెరుగుతాయని తెలిపారు. మొత్తం 56 మంది విద్యార్థులను ఎంపిక చేశామని చెప్పారు. కార్యక్రమంలో సుబేదార్ మేనేజర్ మాధవరావు, కొమ్ము మల్లయ్య, చంద్రవీర్, కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు, ఫిజికల్ డైరెక్టర్ నాగునాయక్ పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు అధికారి పరిశీలన



సూర్యాపేటలో మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్‌సింగ్

సూర్యాపేటటౌన్ : ఇంటర్‌లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా అధ్యాపకులు కృషిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ భీమ్‌సింగ్ అన్నారు. బుధవారం సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది 2025 –26 అడ్మిషన్ల టార్గెట్‌ను, ఉత్తీర్ణత శాతాన్ని పెంచినందుకు ప్రిన్సిపల్‌ను, అధ్యాపకులను అభినందించారు. బయోమెట్రిక్ హాజరు, తరగతి గదులలో సీసీ కెమెరాలు, స్మార్ట్ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. జేఈఈ, నీట్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు ప్రసాద్, వాసు, నిరంజన్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు చీకూరి కృష్ణ, గోరంట్ల నవీన్ కుమార్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం

ఆత్మకూర్.ఎస్(సూర్యాపేట): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ భీమ్‌సింగ్ అన్నారు. బుధవారం నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. గతంలో 47 వేల అడ్మిషన్లు ఉండగా ఇప్పుడు 97 వేలకు పెరిగిందన్నారు. గతం కన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని వివరించారు. ప్రైవేటు కళాశాలలో ఉన్న విద్యార్థులు టీసీలు గవర్నమెంట్ కళాశాలల్లో ఇచ్చినట్లయితే వారికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గుణగంటి వెంకటేశ్వర్లుగౌడ్, అధ్యాపకులు దశరథ, లక్ష్మయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, లింగయ్య, సైదాచారి, గురువారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సహకారం అభినందనీయం



విద్యార్థులకు షూ, టై, బెల్ట్‌లు అందజేస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి, దాత శ్రీనివాస్‌రెడ్డి

పెన్‌పహాడ్: విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. బుధవారం పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, రిటైర్డ్ టీచర్ బైరెడ్డి మట్టారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ. 15వేలు విలువ గల టై, బెల్ట్, ఐడీ కార్డ్స్, షూలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కోట సతీష్, పాఠశాల చైర్మన్ లక్ష్మి, మామిడి పరందాములు, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, నాగార్జున, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, తహసీన్, అంగన్‌వాడీ టీచర్లు మామిడి వసంత, మంగమ్మ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ

సూర్యాపేటటౌన్ : సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రూక్త్ అవగాహన సదస్సులో భాగంగా బుధవారం పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సూర్యాపేట సైబర్ సెక్యూరిటీ సెల్ పోలీసు సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ కళాజాతా బృందం పాల్గొని సైబర్ మోసాలు జరుగుతున్న విధానాన్ని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసాలు జరిగే విధానాన్ని, పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలయ్యే విధానాన్ని నాటికల రూపంలో డిగ్రీ కళాశాల బాలికలు కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపల్ మౌనిక, సైబర్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది కానిస్టేబుల్ సైదులు, నాగయ్య, హరిబాబు, పోలీస్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు పునాది వేసిన గద్దర్



గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

నూతనకల్ : ప్రజా కళాకారుడు గద్దర్ తన పాటల ద్వారా ప్రజా ఉద్యమాలకు పునాది వేశారని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లోగద్దర్ రెండో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన నక్సల్‌బరీ ఉద్యమాలతో పాటు అనేక ప్రజా పోరాటాలకు బాసటగా నిలిచి శ్రామిక ప్రజల కోసం పోరాడిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్, గంట భిక్షపతి, పల్లెల రాము, గద్దం ఉదయ్, ఉపేందర్, మాగి శంకర్, నాగలక్ష్మి, గజ్జి మంజుల, సిరపంగి రాధ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతిని పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏం.డేవిడ్ కుమార్, వెంకట్ యాదవ్, డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లింగయ్య, కరీం, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి నివాళి



వెంకటరత్నం భౌతికకాయం వద్ద గౌరవ వందనం చేస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సీఆర్పీపీఎఫ్ మాజీ జవాన్ ఏమండల్ల వెంకటరత్నం బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా రంగారెడ్డి సీఆర్పీఎఫ్ క్యాంప్ నుంచి సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వి.జెత్రయ్య, హెడ్ కానిస్టేబుల్ జి.లక్ష్మినారాయణ, కానిస్టేబుల్ జైపాల్‌లు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి గౌరవ వందనం చేశారు. అనంతరం సైనిక లాంచనాలతో వీడ్కోలు పలికారు. వెంకటరత్నంకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌ఫీఎఫ్ హవల్దార్లు సోమయ్య, దశరథ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకోసం నమోదు చేసుకోవాలి

తుంగతుర్తి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. బుధవారం తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీ నుంచి బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలన్నారు. ఓటరు లిస్టులో అనర్హత ఓట్లను గుర్తించి తొలగించడంలో ఏజెంట్లు, బూత్ అధికారులు కృషి చేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం తుంగతుర్తిలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, జెడ్పీహెచ్ఎస్‌కు నూతన భవనాలు నిర్మించాలని, ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని, నిలిచిపోయిన గ్రంథాలయ భవనం పనులను పూర్తి చేయించాలని కోరారు.